




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 16, జూన్, 2025




# కలెక్టర్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి బాటలో..

వివరాలు 2లో..



వివిధ రంగాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)- పాలనలో తనదైన శైలితో ఉత్తమంగా.. ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈనెల 16వ తేదీ నాటికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్పెషల్ స్టోరీ......

2024 జూలై 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి జిల్లా అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా. పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వ్యవసాయం, విద్య మరియు వైద్య వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.



మంత్రి శీనన్న ఏరువాక పౌర్ణమి వేడుకల్లో

## కాడి కట్టి.. మేడి పట్టి.. మెరకదున్ని..

## చేలో మంత్రి పొంగులేటి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక రైతులతో కలిసి భూమి పూజ చేసి, కాడెడ్లు పట్టుకుని నాగలితో స్వయంగా దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు. పంటలు సమవృద్ధిగా పండాలని అధిక దిగుబడులతో రైతులకు లాభాలు రావాలని గోమాత, భూమాత, ప్రకృతి మాతలకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో ఉత్సాహం నింపింది. మంత్రి పొంగులేటి శ్రీనన్న మాట్లాడుతూ..పంటలు సమృద్ధిగా పండి అన్నదాతలకు మేలు చేకూరాలని మంత్రి ఆకాంక్షించారు.



2లో



జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో

## ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

భారీ ఎత్తున రక్తదాన శిబిరం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.

3లో



## రాబోయే 15 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని... ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం... ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి.... ఈ సందర్భంగా మంత్రి ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్. రేపటి కేబినెట్ సమావేశంలో చర్చించక ఎన్నికల తేదీ పై స్పష్టత ఇస్తాం. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు. అవి పూర్తయిన వెంటనే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు. ఆయా గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలి. నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి.

3లో

సూర్య www.suryaa.com

సోమవారం 16, జూన్, 2025

# కలెక్టర్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి బాటలో...







మొదటి పేజీ తరువాయి

### వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి - మునగ సాగుకు ప్రోత్సాహం

వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ అనేక మండలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మునగ సాగు వల్ల లాభాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించి రైతులను అధికంగా అభివృద్ధి పరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు.

### చేపల పెంపకం తో మారుమూల గ్రామాల్లో వెలుగు.

చేపల పెంపకాన్ని కేవలం చెరువులకే పరిమితం చేయకుండా, వ్యవసాయ క్షేత్రాల్లోని ఫామ్ పౌండ్లలో చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది జిల్లా వ్యవసాయ విధానాల్లో సమగ్ర వ్యవసాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్) ప్రోత్సహించేందుకు తీసుకున్న వినూత్న నిర్ణయంగా నిలిచింది.ప్రతి రైతు పొలం వద్ద ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ గుంతలను కేవలం సాగునీటి ఉద్దేశానికే కాకుండా, చేపల పెంపకానికి ఉపయోగించాలనే ఆలోచనతో కలెక్టర్ కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో అంతర్ పంటగా ఫామ్ పౌండ్ ఇళ్లలో చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పలు యూనిట్లను స్థాపించి నిరూపించారు.

### ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యం

జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి నూతన దిశను అందిస్తూ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా బయోచార్ తయారీని ఆచరణలో చూపించి రైతులకు ప్రేరణ ఇస్తున్నారు. సేంద్రియ పద్ధతుల్లో మట్టికి పోషకాలు అందిస్తూ దిగుబడులు పెంచే బయోచార్ తయారీ పద్ధతులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించి రైతులకు వివరించిన కలెక్టర్, ప్రకృతి వ్యవసాయాన్ని ఆశ్రయించి రైతులు ఆర్థికంగా ముందుకు సాగాలని దృఢ సంకల్పాన్ని చేపట్టారు.జిల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ఇది కీలకంగా మారుతోంది. సహజ వనరుల వాడకంతో పాటు వ్యయాన్ని తగ్గించడంలో బయోచార్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి గాను జిల్లాలో మూడు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం లో కీలక పాత్ర పోషించారు.



### గిరిజన జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు

మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, అందుబాటులో ఉన్న వసతులపై సమీక్షలు చేపడుతున్నారు. వైద్య సేవల నాణ్యత మెరుగుపరచే దిశగా అవసరమైన ఆధునిక వైద్య పరికరాల సమకూర్పుపై దృష్టి సారించారు.అత్యాధునిక సాంకేతిక పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలు, వంద పడకల ఆసుపత్రుల నిర్మాణాలకు అనుమతులు,అత్యవసర వైద్యం కోసం అవసరమైన వాహనాలు వంటి సదుపాయాలను ఆసుపత్రులకు అందించేలా చర్యలు చేపట్టారు.

### పర్యావరణ పరిరక్షణ - ఔషధ మొక్కలపై ప్రజలకు అవగాహన

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కళాశాలల్లో ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రతి విద్యాసంస్థలో క్రమంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నది కలెక్టర్ ఉద్దేశం.విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కల్పించేందుకు గాను పాఠశాలల్లో సీడ్ బ్యాంకులను ఏర్పాటు చేసి విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా వనమహోత్సవంలో పెద్ద ఎత్తున ప్రజలకు ఉపయోగపడే మొక్కలను మాత్రమే నాటటానికి సిద్ధం చేస్తున్నారు.

### జాతీయ గుర్తింపు దిశగా జిల్లా

జిల్లాలో భౌగోళిక శాస్త్రం పై ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే మూడవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ జిల్లా భద్రాద్రి జిల్లాకు మంజూరు కావడం లో ఆయన తీసుకున్న చొరవ ప్రశంసనీయమైనది.ఇది భవిష్యత్తులో విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందించేలా మారనున్నది.

### ఇంకుడు గుంతల ఉద్యమం - దేశం మొత్తం జిల్లా వైపు చూసేలా చేసింది

కేవలం ఆదేశాలిచ్చే స్థాయిలో పరిమితం కాకుండా జిల్లా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి, మట్టి మోసి, ప్రజల మధ్య పనిచేయడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచారు.అధికారులే కాదు, ప్రజలందరూ కలెక్టర్ ఆదర్శాన్ని అనుసరించి, పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణంలో పాలుపంచుకున్నారు. ఈ ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించే దిశగా పటిష్టమైన అడుగులు వేసింది.ఈ ప్రజాప్రేరిత ఉద్యమం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. భద్రాద్రి జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణంలో భద్రాద్రి మోడల్ గా నిలిచింది.

### పేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలితం

పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా ప్రత్యేక కృషి చేశారు. ఆయన పర్యవేక్షణలో అన్ని సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా కొనసాగి, పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు తనిఖీలు నిర్వహిస్తూ, పథకాల అమలు పురోగతిని స్వయంగా సమీక్షించారు. అన్ని పథకాల్లో అక్రమ లబ్ధిదారులను తొలగించి, అర్హులైన పేదల వివరాలను అప్డేట్ చేయడం ద్వారా వాస్తవంగా అవసరమైన వారికి మేలు చేకూరేలా చేశారు.

### జిల్లాలో మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం ప్రారంభం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో మరో వినూత్న అధ్యాయం ప్రారంభమైంది. పర్యావరణహితం మరియు తక్కువ వ్యయంతో నిర్మాణాలు చేపట్టే దిశగా జిల్లాలో ప్రయోగాత్మకంగా మట్టి నుండి ఇటుకలు తయారీ చేపట్టారు. ఈ ఇటుకలను వినియోగించి కొన్ని ప్రహరీ గోడల నిర్మాణం విజయవంతంగా పూర్తి చేశారు.ఈ ప్రాజెక్టు తొలి దశ విజయవంతం కావడంతో, రానున్న సంవత్సరంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుచూపుతో చేపట్టిన ఈ కార్యక్రమం పాఠశాలల భద్రత, సౌందర్యానికి తోడ్పడడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఉదాహరణగా నిలుస్తోంది.

### గిరిజన సంస్కృతి చాటిన “ఏరు ఫెస్టివల్

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక విలువలు ప్రపంచానికి పరిచయం చేసే విధంగా “ఏరు ఫెస్టివల్” ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా గిరిజన తెగల జీవన విధానాన్ని, పాటలు, నృత్యాలు, హస్త కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించే అవకాశం లభించింది.జిల్లా అభివృద్ధే లక్ష్యంగా నిరంతరంగా పని చేస్తూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి తక్షణమే పరిష్కారం చూపే విధంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీ పర్యవేక్షణతో పాటు, ప్రతి శాఖ పనితీరును నిరంతరం సమీక్షిస్తూ జిల్లా అభివృద్ధిని నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల అభ్యర్థనలపై స్పందిస్తూ వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా శ్రమిస్తున్న కలెక్టర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## కాడి కట్టి.. మేడి పట్టి.. మెరకదున్ని.. చేలో మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

రైతు దేశానికి వెన్నుముక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకునే వారని ప్రస్తుతం అవి కనుమరుగు అవుతున్నాయని బాధ వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ భూమికి రుణపడి ఉన్నవారమేనని తెలిపారు. రైతన్న పొలంలో విత్తనాలు వేసిన తర్వాత పంట చేతికి వస్తేనే సకల జీవకోటి ఆకలి తీరుతుందన్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, ఎన్ని సౌకర్యాలు వచ్చినా వ్యవసాయం విలువ తెలిసినవారు దానిలోనే కొనసాగుతున్నారని తెలిపారు. పుడమి తల్లి పరిరక్షణకు ఉపయోగపడే సేంద్రియ సాగు వైపు అడుగులు వేసి భూమాత ఆశీస్సులు పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, సి డి సి చైర్మన్ యరబ్రోలు సూర్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ రామ సహాయం వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్,మాజీ వైస్ ఎంపీపీ బారి శ్రీనివాస్,మాదాసు ఉపేందర్ రావ్,పెంద్ర అంజయ్య, మహమ్మద్ అహ్మద్ అలీ,చెన్ను వెంకటరమణ,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొండా మహిపాల్, సేట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## శస్త్ర యూనివర్శిటీ అల్ ఇండియా ప్రవేశ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినుల హవా



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- ఇంటర్ ఫలితాలలో సంచలన మార్కులతో పాటు ఎంసెట్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉత్తమ ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల హావా జేఈఈ మెయిన్స్ లో కూడా కొనసాగిన విషయం తెలిసిందే. శనివారం విడుదల చేసిన శస్త్ర యూనివర్సిటీ ప్రవేశ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినులు అయిన మొహమ్మద్ సన తబస్సుమ్ ఆల్ ఇండియా 29 వ ర్యాంకు, కవూరు జాహ్నవి ఆల్ ఇండియా 164వ ర్యాంక్ , బాజీ మోక్షిత ఆల్ ఇండియా 263వ ర్యాంక్ సాధించి మరో సంచలనానికి కేంద్ర బిందువు అయ్యారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వర ప్రసాద్, మాగంటి రమేష్ బాబు లు విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 993 మార్కులతో సంచనాలను సృష్టించిన మా విద్యార్థులు ఎంసెట్ ఫలితాలు సైతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకులను సాధించారని అన్నారు జేఈఈ మెయిన్స్ ఫలితాలు సైతం అత్యుత్తమ పర్సంటేజ్ లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జేఈఈ మెయిన్స్ బి ఆర్క్ విభాగం సైతం 513 ర్యాంకు సాధించి పరీక్ష ఏదైనా ఉత్తమ ఫలితం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని నిరూపించారని కొనియాడారు. ఈ ఫలితాలు తమపై బాధ్యత మరింతగా పెంచాయని భవిష్యత్తులో ఇంతకుమించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల శిక్షణతో పాటు తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 16, జూన్, 2025

# కుల గణనలో ముస్లింలకు అన్యాయం

## భద్రాద్రి కొత్తగూడెం మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాకుబ్ పాషా



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది చేపట్టిన కుల గణన సర్వేలో ముస్లిం జనాభా గణాంకాల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ఆరోపించారు. ఆదివారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2011లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే ప్రకారం తెలంగాణలో ముస్లిం జనాభా 44,64,852గా ఉండగా, 2024లో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో ఈ సంఖ్య 44,57,012గా మాత్రమే చూపించడం విస్మయకరమని ఆయన పేర్కొన్నారు. 13 సంవత్సరాల వ్యవధిలో జనాభా పెరగకపోగా, సుమారు 7,840 మంది ముస్లిం జనాభా తగ్గిపోయినట్లు సర్వే గణాంకాలు చూపడంపై యాకూబ్ పాషా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జనాభా ఎక్కడైనా పెరుగుతుంది కానీ తగ్గడం ఏమిటి? ఈ తప్పిదాలను కప్పిపుచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వే వివరాలను బహిర్గతం చేయడం లేదని ఆయన అధికారులు, నాయకులను నిలదీశారు. ముస్లిం జనాభా గణాంకాల తగ్గింపు వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లింలకు రిజర్వేషన్ సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2011 కేంద్ర ప్రభుత్వ సర్వే ఆధారంగా మైనారిటీ సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించబడుతుండగా, తాజా సర్వే ఫలితాలు ఈ పథకాలపై ప్రభావం చూపవచ్చని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నివేదికలకు బదులుగా, కేంద్ర ప్రభుత్వం 2011 సర్వే ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించాలని యాకూబ్ పాషా కోరారు. ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, తగ్గిన ముస్లిం జనాభా గణాంకాలపై సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ముస్లిం సమాజానికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు హుస్సేన్ ఖాన్, సలీం, ఆసిఫ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 15 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి



ఎన్నికలకు రావడానికి 15రోజుల గడువు మాత్రమే ఉంది కాబట్టి.... మీ మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వండి. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుంది. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చడం జరిగింది.రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమా చేయడం జరుగుతుంది. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదే. మీ మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు... వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా మీరే చూసుకోవాలి అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు సంతోషంగా ఉంది... రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలను ఆహార భద్రత కల్పించే రైతులకు ఏరువాక శుభాకాంక్షలు.. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తరువాత అన్ని సంక్షేమ కార్యక్రమాలు తో పాటు రైతు ను రాజు చేయాలనే ఉద్దేశ్యం తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఈనాడు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం ఇస్తుంది.రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధి తో పని చేస్తోంది నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా సప్లై చేసేందుకు ప్రణాలికలు సిద్ధం చేసింది ఆనాటి ప్రభుత్వ పెద్దలు వారి స్వార్థం కోసం ప్రాజెక్టులు మొదలు పెట్టి వదిలేస్తే వాటిని పూర్తి చేస్తూ సాగు నీటిని అందిస్తాం.. అభగవంతుని దయతో ఈ సంవత్సరం పదిహేను రోజుల ముందు నైరుతి రుతుపవనాలు పలకరించాయి.వ్యవసాయ సీజన్ కూడా మొదలయింది. వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం రేపటి నుంచి 12 వేలు ఇస్తాం.. రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఆనాటి ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రైతులకు 17 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తే 18 నెలల్లో నే 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసాం రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చాము రేపటి నుంచి మూడోసారి ఇస్తాం. వరేస్తే ఉరి అని ఆనాటి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పేడితే రైతు పక్షపాత ప్రభుత్వం గా ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం ఉంది..కాళేశ్వరం కూలిపోయిన తరువాత కూడా దేశంలో ధాన్యం పండించిన రాష్ట్రంలో మనం మొదటి స్థానంలో ఉన్నాం ఉచిత కరెంటు, రైతు భరోసా ,నాణ్యమైన విత్తనాలు లాంటి కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా చేస్తున్నాం. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుంది.రాష్ట్రంలో రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్న.

# ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

మొదటి పేజీ తరువాయి



ఈ రక్తదాన కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్ సుమారు 30 మంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసినారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ కుమార్, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి,మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ....ప్రజా నాయకులు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్క అని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపనే ద్యేయంగా ఆహర్నిశలు శ్రమిస్తున్న శ్రామికుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు.పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో రాజకీయంగా ఒక కొత్త ఒరవడిని సృష్టించి పేద ప్రజలకు ధైర్యం కల్పించిన భట్టి విక్రమార్క నిత్యం చెరగని చిరునవ్వుతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు శ్రేణులతో కలిసి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్, మద్దినేని రమేష్,నూకరపు వేంకటేశ్వరరావు, కమతం రామకృష్ణ, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, మాజి యం పి టి సి నల్లమోతు లక్ష్మయ్య,యూసఫ్, రజ్జీ, మహమూద్, మున్నా, జహీర్ భాయ్, సాదే శంకర్, యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని, గోపాల్ , ముజాహిద్దీన్, రమణ, విప్లవ కుమార్ పటేల్, గడ్డం వెంకటయ్య, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప,ఊరుకొండ చంద్రిక, భవాని, నీలవేణి, బలుసు లక్ష్మీ, సుగుణ, కె సుగుణ, నీలవేణి,నల్లమోతు రవి, జ్యోతి, రమాదేవి, అల్లే సాయి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** ఐడిఓసి కార్యాలయంలో నేడు నిర్వహించనున్న ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో రైతులు పాల్గొననున్నారు. జిల్లా అధికారులందరూ ఈ కార్యక్రమ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున కావున ప్రజలు గమనించి దరఖాస్తులు సమర్పించడానికి ఐడిఓసి కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ సూచించారు.

# బస్ షెల్టర్ల నిర్మాణం అభినందనీయం

## ఎమ్మెల్యే కూనంనేని

### బస్సు షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే





**లక్ష్మీవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాద్రి యాడ్స్ సంస్థ స్వచ్ఛందంగా బస్సు సెల్టర్లను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం అభినందనీయమని, ఈ సంస్థను ఆదర్శనంగా తీసుకొని ఇతర సంస్థలు, ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు తమ సేవాకార్యక్రమాలు విస్తృతంగా కొనసాగించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డు, ఇల్లందు, పాల్వంచ క్రాస్ రోడ్డులో భద్రాద్రి యాడ్స్ సంస్థ నిర్మించిన మూడు బస్సు షెల్టార్లను ఆదివారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బస్సులకు వెచ్చివెండి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వారికి నీడ కల్పించాలనే సదుద్దేశంతో బస్సు షెల్టార్లను నిర్మించారని, వీటి నిర్వహణ భాధ్యత గ్రామపంచాయతీలకు, అధికారులకుంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 13 ప్రధాన సెంటర్లలో బస్సు షెల్టర్ల నిర్మాణంకోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, భద్రాద్రి యాడ్స్ సంస్థ వ్యవస్థాపకులు డేవిడ్ రాజు, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న డి.జీ.ఎం పర్సనల్ జీ.వి మోహన్ రావుకు సన్మానం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) గా పనిచేసి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వెళుతున్న జీ.వి మోహన్ రావు ను జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య, ఇతర అధికారులు



ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వి కృష్ణయ్య మాట్లాడుతూ జీ.వి మోహన్ రావు గత నాలుగు సంవత్సరాలుగా ఇల్లందు ఏరియాలో పని చేసి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కొత్తగూడెం ఏరియాలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.అలాగే ఎస్.టి.పి.పి శ్రీరాంపూర్ ఏరియా నుండి ఇల్లందు ఏరియాకు బదిలీపై వచ్చిన డిప్యూటీ జనరల్ పర్సనల్ అజ్మీర తుకారం బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రామస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలో కూనవరం గ్రామం రేగుల గండి గుంపుకు చెందిన కుంజ జగన్ తన ఇంటి ఆవరణంలో పనిచేస్తుండగా పిడుగుపాటుకు గురై మరణించాడు. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైనటువంటి గిరిజన గ్రామాల్లో నివాసముంటున్న జగన్ కుటుంబం కడుపేదరికంతో ఉండడంతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడానికి మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ 3000 లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్.. ట్రస్ట్ సభ్యులు పి జగన్ మోహన్, తమ్మిశెట్టి వాసు, చిందుకూరి రామారావు, మెడికల్ షాపు సురేష్, అమూల్ శ్రీను,పెద్దలు సత్రపల్లి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## బషీర్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు


అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రానికి చెందిన ముస్లిం మైనార్టీ మాజీ మండల అధ్యక్షులు షేక్ బషీర్ (58) శనివారం గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ



ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆదివారం మృతుడు షేక్ బషీర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు . అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములుకు అభినందనల వెల్లువ

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నాగా సీతారాములను ఏఐసీసీ నియమించడం పట్ల జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం పాల్వంచ



పట్టణంలోని శాన్‌బాగ్ ఫంక్షన్ హాల్లో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రఫీద్ ఆధ్వర్యంలో నాగా సీతారాములకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు, వివిధ సంఘాల నాయకులు నాగా సీతారాములను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మంజూర్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎల్‌డీఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, సీనియర్ జర్నలిస్టులు వేముల కొండలరావు, చంద్ర నరసింహారావు, వివిధ సంఘాల నాయకులు అబ్దుల్ రెహ్మాన్, బండి లక్ష్మణ్, రేగళ్ల శ్రీనివాసరావు, కొమ్మరాజు విజయ్, అబ్దుల్ నబీ సాబ్, రావూఫ్, ఉబ్బెన శ్రీను, బుడగం నాగేశ్వరావు, సద్దాం, ఓలపల్లి రాంబాబు, సుమన్ నాయక్, భార్గవ్ సాయి, కాపర్తి వెంకటాచారి, జిల్లేపల్లి స్టాలిన్, బాబర్, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 తేదీ నుండి పిఎం ధర్తీ అభజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్

**గిరిజన, కొండ రెడ్ల గిరిజనులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు**

**ఐటీడీఏ పరిధిలో 19 మండలాల ఎంపిక**

**ప్రత్యేక కంపులు ఏర్పాటు**

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్) – మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధార్తి అభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శ్యాచురేషన్ క్యాంపులు సంబంధిత గిరిజన కుటుంబాలు, కొండ రెడ్ల గిరిజనులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 16 నుండి 30వ తేదీ వరకు పిఎం ధర్తీ అభజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై గిరిజనుల వికాసానికి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పీఎం ధర్తీ అబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటీడీఏ పరిధిలో ఉన్న 19 మండలాలు ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వాపురం, అశ్వారావుపేట, బూర్గంపాడు, చండ్రుగొండ, చర్ల, దమ్మపేట, దుమ్ముగూడెం, గుండాల, జూలూరుపాడు, కరకగూడెం, లక్ష్మీదేవి పల్లి, ములకలపల్లి, పాల్వంచ, పినపాక, సుజాతనగర్, టేకులపల్లి, ఇల్లందు మండలాలను ఎంపిక చేయడం జరిగిందని, గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన పిఎం ధర్తీ అబాజన్ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం పై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార కార్డు, కుల ధ్రువీకరణ కార్డు, వాటర్ గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డు, కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ఆయుష్మాన్ భారత్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, జన్ధన్, ఎన్ఆర్ఈజీఎస్ మొదలగునవి అర్హులైన గిరిజనులకు అందించడం జరుగుతుందన్నారు. ఎంపీడీవోల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు అవగాహన సదస్సులు నిర్వహించి సంబంధిత మండల కమిటీ అధికారులైన ఎంపీడీవో, తాసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, విద్యుత్ శాఖ, గ్రామీణ నీటిపారుదల, గిరిజన సంక్షేమ శాఖ ఏటీడీవోలు, విద్యాశాఖ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, అటవీ మరియు హౌసింగ్, రోడ్లు భవనాల శాఖ అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భవ కార్డు, కులం సర్టిఫికెట్, జన్ధన్ బ్యాంక్ అకౌంట్ కోసం, గిరిజనుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని ఆయన అన్నారు.ఈనెల 16 నుండి 30వ తేదీ వరకు గిరిజన ఆవాసాలలో మరియు పి వి టి జి గిరిజన గ్రామాలలో జరిగే పీఎం ధర్తీ ఆభా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ అవగాహన సదస్సులను సంబంధిత గ్రామాల గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ సంబంధిత ఎంపీడీవోలు వారి పరిధిలోని గ్రామాలలో జరిగే సదస్సులకు అధిక సంఖ్యలో గిరిజనులు వచ్చేలా గ్రామాలలో ముమ్మరంగా దండోరా వేయించాలని అలాగే గిరిజన గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేయడానికి ప్రాంతీయ గిరిజన భాష లిపి తెలుగులో కోయ,లంబాడా భాషలలో వాల్ పోస్టర్లు ముద్రించడం జరిగిందని, సంబంధిత ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి గ్రామములో గ్రామపంచాయతీ వారి సహకారంతో గోడలకు అంటించాలని, ప్రతి గిరిజన గ్రామంలో గిరిజనులు సదస్సులో పాల్గొని వారికి కావాల్సిన వివిధ రకాల గుర్తింపు కార్డులు గిరిజన కుటుంబాలలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

## సహాయనిధి పథకం సరళతరం చేయాలి









**ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి**

**నిధి మంజూరు పరిమితిని ప్రభుత్వం ఎత్తివేయాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**84మంది లబ్దిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునేవిధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్దిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505మందికి రూ.3.16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణీ కావాల్సివుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ ఆస్పత్రి ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులు కొన్ని ఆస్పత్రులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రాథమిక ఆమోదం విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవంతో దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చర్యాలకు సిఫారసు చేయాలని కోరారు. నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసే పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు భట్టి జన్మదిన వేడుకలు

**– కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మట్టా...**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఆదివారంనాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి భట్టి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం వర్యులు భట్టి విక్రమార్క నిత్యం ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన పాత్రను పోషిస్తూ పాలనలో నూతన ఒరవడులతో ముందుకు సాగుతున్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని సమాజ శ్రేయస్సు కోసం నూతన ఆలోచనలతో ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రేరణగా



నిలుస్తున్న మహోన్నమైన వ్యక్తి మల్లు భట్టి విక్రమార్క అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మోహన్ రావు, దూదిపాల రాంబాబు, నారవరపు శ్రీనివాసరావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సామేలు ,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయుకులు,తదితరులు పాల్గొన్నారు..

# బోనకల్ లో ‘భట్టి’కి ఘనంగా జన్మదిన వేడుకలు

**– విజయవంతంగా రక్తదాన శిబిరం**

**– అభివృద్ధి ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్న ‘భట్టి’**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
జనహృదయనేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను బోనకల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున పాల్గొని జనహృదయనేత భట్టికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదిన సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ, మండల కాంగ్రెస్ పార్టీ సహకారంతో ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల సేమియా బాధిత చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు లాంఛనంగా ప్రారంభించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తల సేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదానం చేశారు. వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా తల సేమియా బాధిత చిన్నారుల కోసం ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. గత కొంతకాలంగా ఆ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను సబ్బండ వర్గాల ప్రజలకు చేరవేయడంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఓ పక్క రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ మధిర నియోజక వర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మధిర నియోజకవర్గంలోని





అన్ని గ్రామాల పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. మధుర నియోజకవర్గానికి రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న కృషి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం నాగేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, పాసంగులపాటి కోటేశ్వరరావు, భూక్య భద్రు నాయక్, బీపీ నాయక్, యర్రంశెట్టి సుబ్బారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, మరుపల్లి ప్రేమ కుమార్, కందుల పాపారావు, నిమ్మ తోట జన ప్రియ కుమార్, ఇరుగు లెనిన్, ఇరుగు నవీన్, బోయినపల్లి నరేష్, రాయల ప్రభావతి తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున జరుపుకున్నారు.

# గంజాయి సేవిస్తే కేసులు నమోదు చేస్తాం:-వైరా ఎస్సై రామారావు

**వైరా టౌన్(సూర్య న్యూస్):-జూన్ 15**
గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని చదువుకుంటున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయిని సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రామారావు హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్న యువతకు మత్తు పదార్థాల నిషేధంపై వారు అవగాహన కల్పించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఇంటర్ డిగ్రీ బీటెక్ చదువుకున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి.

మద్యం ను సేవిస్తూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.చిన్న వయసులోనే చెడు వ్యసనాలకు బానిస కావటం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యుదాఘాతంతో మూడు పాడి ఆవులు మృతి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతానా చోటుచేసుకుంది. గ్రామంలోని జవాజి నరసయ్య బాధితుడు, సత్తి గురవయ్య, మాలోత్ సామ్య, లకు వారి కథనం ప్రకారం.. గ్రా మ శివారులోని పొలంలో ప శువులు మేత చేస్తున్నాయి. ఈక్రమంలో మేత మేస్తున్నాయి. ఈక్రమంలో విద్యుత్ తీ గలు తెగి ఆవులపై పడ్డాయి. దాంతో అక్కడికక్కడే మృతి చెందాయి. ఇటీవలే ఒక ఆవును రూ.75 వేలకు, మరో ఆవును రూ.65 మరో ఆవు 70 వేలకు కొనుగోలు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు. ఆవులు మృతిచెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. పాడిఆవులు మృతి చెందడంతో జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని వారు కోరారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి జన్మదిన వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





తెలంగాణ ఉప ముఖ్య మంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు అధ్యక్షతన వి ఎం బంజర్ రింగ్ సెంటర్ గాంధీ విగ్రం వద్ద భట్టి పుట్టినరోజు వేడుకల వేదికను ఏర్పాటు చేసారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానుల నడుమ కేకుని కత్తిరించి స్విట్లు పంచి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వర్లు, గూడూరి మాధవరెడ్డి, మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్,ఈడా కమలాకర్, భూక్యా కృష్ణ వేణి, నల్లమోతు వినీలా, కర్రి కమలాకర్, మల్లెల రాజా, బల్లి కాసులు, గోదా చెన్నారావు, చలమాల రాజ్ కుమార్, వేముల కిరణ్, పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి న్15)తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కారేపల్లి, ఉసిరి కాయలపల్లి లలో ఆదివారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొదటి వీరప్రతాప్(టోనీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలో కేక్ కట్ చేసి,మిఠాయిలును పంపిణీ చేశారు.ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కష్టసుఖాలను తనపై వేసుకుని పరిష్కారం చూపారని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు.రాష్ట్రం లో పాదయాత్ర చేసి పార్టీ కి పునఃజీర్జీవం నింపారన్నారు. అంచెలం చెలుగా మచ్చలేని భట్టి రాజకీయ ప్రస్థానం అందరికి గర్వించదగినదన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

సోమవారం 16 జూన్ 2025

# స్థానిక ఎన్నికలకు సిపిఎం శ్రేణులు సిద్ధం కావాలి

**- ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కై పోరాడాలి.**

**- సిపిఎం వైరా డివిజన్ స్థాయి విస్తృత సమావేశంలో భూక్యా వీరభద్రం పిలుపు**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో సిపిఎం పోటీ చేస్తుందని, గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్ ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం వైరా డివిజన్ స్థాయి విస్తృత సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అధ్యక్షతన జరిగింది. స్థానిక సంస్థలకు ప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు జరపకుండా కాలయాపన చేయడంతో పాలకవర్గాలు లేక ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని, గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటం నిర్వహించి ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా తిరిగి ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రైతుల సమస్యలు, ప్రజాక్షేత్రంలో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా మతం మతోన్మాదం అంశం రాజకీయ విద్యా విభాగం జిల్లా బాధ్యులు బోడపట్ల రవీందర్, సోషల్ మీడియా లో సిపిఎం కృషి అంశం జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ కుమారి బోధించారు సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ సుంకర సుధాకర్, కొండ బోయిన నాగేశ్వరావు, దొంతబోయిన నాగేశ్వరావు, కే నరేంద్ర, చింత నప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు,మచ్చా మణి, అంబటి శ్రీని వాస్ రెడ్డి చేరుకుమల్లి కుటుంబ రావు, బాదవత్ శ్రీనివాస్, అడప ఉపే ందర్, రాయల సత్యనారాయణ,హుస్సేన్ మంగిలాల్ పాల్గొన్నారు.

## పల్లె గ్రామదేవతలకు అభిషేకాలు.. వర్షాలు కురవాలి పంటలు బాగా పండాలి..

**-రొట్టమాకురేవు గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ హనుమంతుడుకి జలాభిషేకం.. వర్షాలు సమృద్ధిగా పండాలి..పంటలు బాగా పండాలి..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్15)పల్లె గ్రామ గ్రామన సాలు దేవర పండుగను గ్రామాల్లో ఘనంగా జరుపుకుంటున్నారు. ముత్యాలమ్మ బొడ్రాయి హనుమంతులకు జలాభిషేకాలు.వర్షాలు కురవాలి పంటలు బాగా పండాలి. విత్తనం వేయటానికి దుక్కులు సిద్ధం చేసినా వానలు వెనుకబాటు పట్టటంతో రైతులలో ఆదుర్త మొదలైంది. సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని కోరుకుంటూ కారేపల్లి మండలం రొట్టమాకురేవు మహి ళలు ఆదివారం గ్రామ దేవతలకు జలాబి షేకాలు, పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జలబిందలతో ఊరేగింపుగా తరలివచ్చి బొడ్రాయి(నాభి శిల) కు జలాభిషేకం నిర్వహించి పూజా కార్యక్రమాలు చేశారు.అనంతరం గ్రామంలోనే శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి జలాభిషేకం అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ..పంటలు సాగు చేసుకుం టునామని వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలను వేడుకున్నట్లు తెలిపా రు. ప్రతి సంవత్సరం మా పెద్దలు నిర్వహించేటువంటి కార్యక్రమాలను భవిష్యత్తు తరాలకు అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. గత చరిత్రలో విత్తనాలు నాటేముందు జంతుబలిని ఇచ్చి ఊరు మొత్తం కూడా ఒక దగ్గర కూర్చొని చర్చించుకుని ఏ విత్తనం వేస్తే బాగుంటుంది?విత్తనాలను అందరు కలిసి తమ పొలా లలో వేసేవారు.అదేవిధంగా మేము కూడా పెద్దలు నేర్పిన ఈ పండు గను ఈరోజు ఘనంగా జరుపుకు ంటున్నాము. ఈ కార్యక్రమంలో చుంచు లక్ష్మి,చీమల కౌసల్య,చింత వెంకటమ్మ, ఇరుప గురువమ్మ,కంజ రాధమ్మ ,ఉడుగు కళావతి,పోదెం చంద్రిక, చింతా రాధ పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు













**మధిర సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మధిర పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ లు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా వారందరు మాట్లాడుతూ.. తెల ంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి హోదాలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారనిమల్లు భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానిక ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న భట్టి విక్రమార్క, మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతూ, రాష్ట్రంలో మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ జిల్లా బాధ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దెందు కూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ, మొండితోక సుధాకర్, నిడమానూరు వంశీ, కరివేని సుధాకర్ అనిల్ కుమార్ నెహ్రూ, 11వ వార్డు బాధ్యులు గద్దల నాని బాణావత్ వెంకటరమణ నాయక్, వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్

**-కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల కరపత్రాలు మరియు జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ " కార్యక్రమ కరపత్రాలు ను విడుదల చేసిన డాక్టర్ మట్టా దయానంద్ .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయినా నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు గురించి మరియు ఇవ్వని హామీ లు కూడా అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అన్నిటి గురించి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ఒక్కొక్కటిగా కరపత్రం లో వివరించి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలుకు కరపత్రం ద్వారా పట్టణనా, ప్రతి గ్రామం లో గడప గడప కు వెళ్లే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కు పిలుపునిచ్చారు.దయానంద్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి ,తుమ్మల , పొంగులేటి మరియు రాష్ట్ర మంత్రివర్యులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయి అని అదేవిదంగా ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ వివరాలు కరపత్రాన్ని విడుదల చేసి, ఆ కరపత్రం ద్వారా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లక్ష్యం వివరాలు తెలియజేసి ప్రతి గడపకు చేరాలి అని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుకు తెలియజేసినారు.సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, సామేలు , సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి కరాటి శిక్షణ తరగతులు

**వైరాసూర్యామేజర్ న్యూస్ః**





స్థానిక బాలికలు ఉన్నంత పాఠశాల యందుఆదివారము ముగిసిన వేసవి కరాటే శిక్షణ తరగతులు మరియు అనంతరం పిల్లలు 45 రోజు లు నేర్చుకున్న కరాటి ఈరోజు ప్రదర్శన నిర్వహించడం జరిగింది

వారికి వైరా ముఖ్య అతిథులతో సర్టిఫికెట్లు అందించడం జరిగినది ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా వైరా కట్ల రంగారావు టి పి సి సి ప్రధాన కార్యదర్శి. మాజీమార్కెట్వైస్చైర్మన్ బుర్ర రాజా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాజీ మలపాటి సీతారాములు వైరా ఎస్సై టి రామారావు పాల్గొని వారు కరాటే నేర్చుకున్న విద్యార్థులతో కరాటే వలన ఎంతో ఉపయోగముందని ఆరోగ్యానికి మంచిగా ఉపయోగపడుతుందని కొని ఆడారు అనంతరం రఘు మాస్టర్ను అభినందించారు రఘు కరాటే శిక్షణ గత 14 సంవత్సరాల నుండి నిర్వయిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమమునకు సైదులు సురేష సారీ దినేష్ కిరణు పిల్లల తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే టు యూ డిప్యూటీ సీఎం ...

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సౌజన్య...**

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకునిజిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య లు హ్యాపీ బర్త్డే టూ యు డిప్యూటీ సీఎం అంటూ హర్షాతిరేకాలు వ్యక్త పరుస్తూ.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఆదివారం నగరంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో క్రికెట్ కోచ్, మహిళా క్రికెట్ ఎఫ్ సి అసోసియేషన్ సెక్రటరీ మహమ్మద్ మతీన్ కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పదంలో ముందుకు నడిపించాలని ఆయన ఆకాంక్షించారు.. శు భాకాంక్షలు తెలిపిన వారిలో క్రికెట్ కోచ్ మహమ్మద్ మతీన్, ఫరీద్ ఖాద్రి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, ఆర్టీఏ డైరెక్టర్ గజ్జల వెంకన్న, కిలారు అనిల్ కుమార్, ఏలూరి రవికుమార్, రాహుల్, సతీష్ కుమార్, రషీద్, విశ్వ,ఖమ్మం జిల్లా సేవా దల్ అధ్యక్షులు, గౌస్,, క్రికెట్ క్రీడా కారులు తల్లితండ్రులు, శెటిల్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు,ఎన్ ఎస్ యూ ఐ కార్యకర్తలు, సేవాదళ్ కార్యకర్తలు, ప్లేయర్స్, తల్లిదండ్రులు, వాకర్స్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఆదివారం చింతకాని మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో గ్రామ శాఖ అధ్యక్షులు అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలను, ఘనంగా నిర్వహించారు. చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం పాటుపడుతూ రాష్ట్రంలో మరి ఎన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కాంగ్రెస్ శ్రేణులు చెన్నకేశవ స్వామి దేవాలయంలో భట్టి విక్రమార్క పేరు మీద ప్రత్యక పూజలు నిర్వహించరు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార్కెట్ కమిటీ మాజీ ఉప అధ్యక్షుడు కన్నెబోయిన గోపి బందెల నాగార్జున్ కొప్పుల గోవిందరావు మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం వంగూరి రమేష్ యండపల్లి శ్రీనివాసరావు కంచుమర్తి రామకృష్ణ సట్టు వెంకటేశ్వర్లు వనం చిన్నప్ప ఖాసీం వెంకటనారాయణ ఉసికల సైదేశ్వర్రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యానికి శ్రేయస్కరం

### - సంధ్య యోగా నిపుణులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







జూన్ 21వ తేదీ వరకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాదం మరియు వర్తమాన్ యోగా సెంటర్ వారి సారధ్యంలో ఉచిత యోగా శిక్షణ నిర్వహిస్తున్నట్లు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసి యేషన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నందు యోగా శిక్షణ ప్రారంభించారు. ముందుగా యోగా నిపుణులు సంధ్య వారి బృందానికి పుష్పగుచ్చం వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం ప్రముఖ సీనియర్ డాక్టర్ సామినేని సీతయ్య, వాకర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రామనాథం, రాకం శ్యామ్ బాబు లు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగా నిపుణురాలు శ్రీమతి సంధ్య చే పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులతో నేటి జబ్బులు వాని పరిష్కార మార్గఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించు కోవాలని పెవిలియన్ గ్రౌండ్ నందు నిర్వహించే ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం ఖమ్మం నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ ఉచిత యోగా శిక్షణ ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఉంటుందని తెలిపారు. మొదటి రోజు యోగా శిక్షణ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు నడక సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, మందా. వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్, వెం.కట్,భాస్కర్,పద్మ, సబిత, మమత తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో ఖమ్మం డీఎంఏ ప్రభంజనం..

**-జాతీయ స్థాయిలో 307వ ర్యాంకు కైవసం,-ఓపెన్ కేటగిరిలో స్టేట్ 11వ ర్యాంకు**

**-మీడియా సమావేశంలో వెల్లడించిన డీఎంఏ డైరెక్టర్లు రాయల సతీష్ బాబు, భరణి కుమార్**



**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ జూన్ 15**

వైద్య విద్యలో ప్రవేశం కొరకు ఎన్ టి ఏ నిర్వహించిన జాతీయ స్థాయి మెడికల్ ప్రవేశ పరీక్షల ఫలితాల్లో ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారు. డీఎంఏ కు చెందిన విద్యార్థిని తూము వెన్నెల జాతియ స్థాయిలో 307వ ర్యాంకు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు సాధించి డాక్టర్స్ మెడికల్ అకాడమీ కీర్తి పథకాన్ని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఖమ్మం లోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ డైరెక్టర్లు రాయల సతీష్ బాబు, ఈగ భరణి బాబు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఓపెన్ క్యాటగిరిలో ఆల్ ఇండియా 307వ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంస్థ ప్రారంభించిన దగ్గర నుండి ప్రతి ఏడాది కార్పొరేట్ విద్యతో పోటీపడుతూ ఖమ్మం కేంద్రంగా వేలాది మందిని వైద్యులుగా తీర్చిదిద్దిన ఘనత తమ సంస్థకు దక్కుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రస్తుత ఫలితాల్లో డిఎంఏ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ప్రధానంగా ఓపెన్ క్యాటగిరి లోను తమ విద్యార్థులు సత్తా చాటడం తమ సంస్థ యొక్క ఔన్నత్యాన్ని చాటుతుందన్నారు. ఇంతటి ఘనతను సాధించడానికి కారకులైన ఫ్యాకల్టీకి, విద్యార్థులకు, పేరెంట్స్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో ఇదే స్ఫూర్తితో మరిన్ని ఫలితాలు సాధించి మరింత మంది విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలలను నిజం చేస్తామని వారు హామీ ఇచ్చారు.

**డాక్టర్స్ అకాడమీకి ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 307వ ర్యాంకు ఓపెన్ కేటగిరిలో స్టేట్ 11వ ర్యాంకు**



నిన్న విడుదలైన నీట్ ఫలితాలలో ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ దేశస్థాయి ఫలితాలు సాధించింది. రాజధాని మినహా తెలంగాణ రాష్ట్రం మొత్తంలో అత్యధిక మార్కులు 626 మార్కులను తూము వెన్నెల సాధించింది. ద్వితీయ స్థానంలో రిషిక శర్మ 588 మార్కులతోను, ప్రియాంక కు ఎస్. టి కేటగిరిలో ఆలిండియా 171 ర్యాంకు సాధించడమే కాకుండా టి. వెన్నెల- 626, రిషిక శర్మ-588, బి. ప్రియాంక - 521, అతియా తరణమ్-509, ఎ. వర్ష-505, కె. మోక్షిత శరణ్య - 496, షేక్. సమీన మధార్ 496, రేణుశ్రీ 489, యశ్వంత్ 482, అయేషా సమీర-481, సీహెచ్ క్షేత్ర 474, జి. వెన్నెల రెడ్డి-467, కె.వి. నిక్షిత-463, జి. అనుష- 461, షేక్. నూరె వసీమ్ యం. డి. సునైనా-450, వైష్ణవి 451, ఎస్ విఘ్నేన్ రెడ్డి- 444, బి. అక్షయ-443, ఎ. ఇందు 443, లోహిత 440, వి. ఆరూష్ నందన్ -439, టి. అక్షిత-438, బి.సచీన్ నాయక్ -436, వహిదా 435, టి. నాగచరిత-433, జి. చరణ్ దేష్ 432, హుమామా - 430, వి.నవీన్ కుమార్-427, జి. రిత్విక - 422, బి. వాణి 421, జే షాలిని 421, వీణ-420, (419, బి. రమ్య-417, డి. దర్శిత-416, హట్కర్సాయి కీర్తన- 414, వి. లక్ష్మీ సువర్ణ-413, డి.అంజలి-411, ఎమ్.డి. సైమా అఫ్రోజ్-410, టి. వైష్ణవి-410, కె. శ్రీరామ్ చౌదరీ-408, డి. శ్రుతి-407, శ్రీరామ్ సాయి-405, అంకె. పవన్ కుమార్- 403, ఎస్.మహేష్ కుమార్-402, కె. శ్రీ.చందన-400 , ఎల్. సిద్ధార్థ-400 మార్కులను సాధించారు.

**విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దిక్సూచి డీఎంఏ..**

అలానే 500 మార్కులపైన 6 గురు, 450 పైన 21 మందికి, 400 మార్కుల పైన 62 మందికి మరియు 122 మందికి పైగా గవర్నమెంట్ %వీదీదీూ% సీట్లు సాధిస్తున్న ఏకైక సంస్థ డాక్టర్స్ మెడికల్ అకాడమీ, ఖమ్మం. 2024 లో 108 గవర్నమెంట్ ఎంబీబీఎస్ సీట్లు, 2023 లో 95, 2022 లో 75 మందికి ఎంబీబీఎస్ సీట్లు తెచ్చి రాష్ట్రం మొత్తంలో సీట్లు కి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఏకైక సంస్థ డాక్టర్స్ మెడికల్ అకాడమీ, ఖమ్మం అని మన ప్రాంత వాసులందరూ గర్వంగా అభిప్రాయపడుతున్నారు. ఈ సంధర్భంగా ర్యాంకర్లని ఘనంగా సత్కరించారు. ఈ ఫలితాలు హర్షదాయకం అని కళాశాల యాజమాన్యం రాయల సతీస్ బాబు, ఈగా భరణి కుమార్ లు ఈ సంధర్భంగా గుర్తు చేసారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా, వ్యయ, ప్రయాసాలు పడకుండా మన ఖమ్మంలోనే అందరికి అత్యుత్తమమైన విద్యను అందించాలనే ప్రయత్నం విజయవంతమైనది అని తెలపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులనకు, శ్రేయోభిలా షలకు అధ్యాపక బృందానికి మరియు అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను యాజమాన్యం అభినందించారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

## -పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన వెంకటరెడ్డి,మంగీలాల్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదిన వేడుకలను జూలూరుపాడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు .మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట టపాసులు కాల్చారు.పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను జిల్లా నాయకులు లేళ్ళ వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కట్ చేసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ ను నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారన్నారు. పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలుసు కున్నారని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సమస్యలపై దృష్టి సారించి సమస్యలను నెరవేర్చారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సంక్షేమ పథకాలను,హామీలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా భట్టి విక్రవ ార్క మల్లు ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని తెలిపారు.ఆయన ఇలాం టి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ప్రజలకు సుపరి పాలన అందించాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువె ళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల హరీష్ కుమార్,వేల్పుల నరసింహారావు, నున్న కృష్ణయ్య, చౌడం నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరావు, రాంబాబు,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ,షేక్ సుభాని, ఇల్లంగి సుందర్రావు, హత్తిరామ్, జగన్,పోతురాజు నాగరాజు, హలావత్ రఘు, కిషన్, మాడుగుల నాగరాజు, మిరియాల కిరణ్ కుమార్, ఆర్కె నాయుడు, పత్తిపాటి యోహాను, కొరసా రమేష్, ఉసికెల వెంకటేశ్వర్లు, భూక్యా అనిల్, లచ్చు నాయక్,మెంతుల కృష్ణ, బాబు నాయక్, మాజీ సర్పంచ్ రోజా, మహిళా నాయకురాళ్లు సుమలత, లక్ష్మి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# భద్రు నాయక్ భౌతిక కాయానికి బిఆర్ఎస్ నేత గిరిబాబు నివాళి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన బానోత్ భద్రునాయక్ ఆదివారం మర ణించారు.ఆయన మృతి చెంది న సమాచారం తెలిసిన వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కొమ్ముగూడెంలోని భద్రు నాయక్ నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్, జూలూరుపాడు సొసైటీ డైరెక్టర్ జవహర్ లాల్, బాబూలాల్, మాజీ ఎంపీపీ జ్యోతి, దేవిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భరత నాట్యం పై మక్కువ పెంచుకోవాలి

## -: శ్రీ టౌన్ సిఐ మోహన్ బాబు ఖమ్మం,



**ఖమ్మం (సూర్య బ్యూరో):**



:: నేటి చిన్నారులు భరత నాట్యం పై మక్కువ పెంచు కోవాలి అని శ్రీ టౌన్ సిఐ మోహన్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం కు చెందిన నటరాజ నృత్యానికేతన్ యాభై వేల వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి సిఐ మోహన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. భరత నాట్యం అనేది భారత దేశానికి చెందిన ఒక శాస్త్రీయ నృత్యం, ఇది తమిళనాడు లో ఉద్భవించింది. ఇది దేవాలయంలో నృత్యం గా ప్రారంభమైంది. హిందూ మత పరమైన ఇతి వృత్తాలను భక్తి ని వ్యక్తం పరుస్తుంది. ఇది నాట్య శాస్త్ర అనే పురాతన గ్రంథం ఆధారంగా రూపొందించబడింది అని తెలిపారు. భరత నాట్యం పై శ్రద్ధ చూపాలి : గుంటుపల్లి శ్రీనివాస్. భరత నాట్యం దక్షిణ భారత దేశం లో నాట్య శాస్త్రం రచించిన భరత ముని పేరుతో పుట్టి ప్రసిద్ధి గాంచిన ఒక శాస్త్రీయ నృత్య విధానం అని చెప్పారు. దక్షిణ భారతదేశంలోని పురాతన దేవాలయాల్లో శిల్పాలు భరతనాట్య భంగిమ లలో అప్సరసలు నాట్యం చేస్తున్నట్లుగా తీర్చి దిద్దబడి ఉంటాయని చెప్పారు. భరత నాట్యం పై ఆసక్తి చూపాలి : యర్రం బాలగంగాధర తిలక్ భారత దేశం లోని వివిధ రాష్ట్రాలలో అనేక నృత్య రూపాలు ఉన్నాయి అని తిలక్ తెలిపారు. భరత నాట్యం, కథక్, ఒడిస్సీ, కథాకళీ, మణిపురి, కూచిపూడి, మోహిని, యాట్టం ఇవే కాకుండా ప్రతి రాష్ట్రంలో జాన పద నృత్యాలు కూడా ఉన్నాయి అని తెలిపారు. తొలుత చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం, కటక్, కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ చూపిన నృత్య కళాకారులకు మోమోంటో, సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం ముఖ్య అతిధులు పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు యెగినాటి, నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు, గురువు ఎస్ మాధవరావు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల సమరానికి సమాయత్తమవుతున్న రాజకీయ పార్టీలు

## -ఈనెలాఖరుకు నోటిఫికేషన్ విడుదల, -సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్న ధీమాలో కాంగ్రెస్

## -ఎన్నికల హామీల అమలులో విఫలమే తమను గెలిపిస్తాయన్న ధీమాలో టిఆర్ఎస్






**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-**

ఈ నెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న దృశ్య ఇల్లందు నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీ ల సందడి మొదలైంది. ఎన్నికల బరిలో గెలుపు గుర్రాల కోసం ఆయా పార్టీలకు చెందిన నాయ ుకులు వే టలో పడ్డారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పగ్గాలు చేపట్టి ఏడాదిన్నర పూర్తి అయింది. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయన్న ధీమాలో కాంగ్రెస్ ఉండగా, గడచిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఘోర విఫలమే తమ పార్టీ అభ్యర్థులను గెలిపించగలరన్న ధీమా టిఆర్ఎస్ పార్టీలో ఉంది. అయితే స్థానిక ఎన్నికలకు కొద్ది సమయమే ఉండటంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల వేటలో నిమగ్నమై ఉన్నారు. తొలుత ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం అడుగులు వేస్తుండటంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఈ ఎన్నికల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరుపుదామని ఒకవైపు ప్రభుత్వం చెబుతుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా తీర్పును బట్టి సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని పలువురు భావిస్తున్నారు. గతంలో గెలిచిన ఎంపీటీసీ, జడ్పిటిసి లు సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి సమయతమవుత ున్నారు. కాంగ్రెస్, టిఆర్ ఎస్ పార్టీ వర్గాలు మాత్రం కొత్త వాళ్లకే టికెట్ ఇవ్వాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డ వ్యక్తులకు మాత్రం ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలన్న ఆలోచనలో ఓటర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా మహాలక్ష్మి పథ కం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ఎంతో ప్రయోజనకరంగా ఉందని, మహిళల ఓట్లు అధిక శాతం మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థులకే పడతాయన్న ధీమా కూడా కాంగ్రెస్ నేతల్లో ఉంది. అంతేకాకుండా ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహాలు లబ్ధిదారుకు ఎంతో ప్రయోజనకరంగా ఉండటంతో గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై మరింత భరోసా పెరిగిందని అనుకుంటున్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ల పదవీకాలం ముగిసి కొన్ని నెలలు కావడం మూలంగా అప్పటినుండి ప్రత్యేక అధికారి ఆధీనంలో పరిపాలన కొనసాగుతుంది. అయితే గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో సమస్యల పరిష్కారం జరగడంలేదని భావిస్తున్నాను. సమస్యలను అధికారులకు వెళ్లి చె ప్పుకున్నప్పటికీ కార్యరూపం దాల్చలేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తూనే ఉన్నాయి. కాబట్టి ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు జరగగానే సర్పంచ్ ఎన్నికలు కూడా సత్వరమే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వైరా టౌన్(సూర్య న్యూస్):-జూన్ 15**

స్థానిక మున్సిపాలిటీ పరిధిలో టౌన్ వన్ ఫీడర్ మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయినన్నట్లు విద్యుత్ శాఖ ఏఈ పి.సుందర్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్ ఎస్ నగర్,సిపిఎం ఆఫీస్, మధు కాన్వెంట్, వాసవి థియేటర్,రేచర్ల బజార్ ఏరియాలో అన్ని గృహ వాణిజ్య ఇతర విద్యుత్ వినియోగదారులకు సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాచలం మండల నాయకులు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 64వ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. మండల నాయకులుఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్,భీమవరపు వెంకటరెడ్డి, అన్నెం సత్యనారాయణ మూర్తి, చేగొండి శ్రీనివాస్, పడిసిరి శ్రీనివాస్, ధర్మారావు, యేసు రత్నం, ఓగ్గె రమణ, యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి విజయ్, గాడి రాజేష్, మైధిలి బి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు – ఎంఈఓ రమ



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)–** భద్రాచలం మండలం పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ క్రీడల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమ ఒక ప్రకటనలో తెలియజేశారు .ఈనెల 18వ తారీకు భద్రాచల మండలంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సంబంధిత క్రీడాంశాలలో పోటీలు నిర్వహించబడతాయని ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తారని ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రింట్ ను తీసుకొని 18వ తేదీ ఉదయము 9 గంటలకు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలములో హాజరుకావాలని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేకుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ





**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )–** బిజెపి రాష్ట్ర నాయకులు కుంజ ధర్మారావు పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో రోగులకు , సరోజినీ వృద్ధాశ్రయంలో వృద్ధులకు వికలాంగుల ఆశ్రమంలో వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ధర్మారావు మాట్లాడారు. వికలాంగులు వృద్ధుల నిరుపేదల మధ్య నా పుట్టినరోజు జరుపుకోవడం నాకెంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు.కేవలం వ్యక్తిగత ఉత్సవంగా కాకుండా, సేవా దినంగా జరుపుకోవడం సమాజానికి ఆనందదాయకమైన సంప్రదాయంఅని అన్నారు.ప్రజల మధ్య ప్రేమను పంచే విధంగా, సేవా కార్యక్రమాలు కొనసాగాలని హాస్పిటల్లో రోగులకు మంచి చికిత్స అందేలా ప్రభుత్వ విధానాలు మరింత బలోపేతం కావాలని కోరారు.ఈ నేపథ్యంలో బొగ్గు గనులశాఖ మంత్రి జి. కిషన్రెడ్డి జన్మదినాన్ని కూడా ప్రస్తావిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ఆరోగ్యంగా ఉండాలని, దేశానికి మరింత సేవ చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను” అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం బీజేపీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు తల్లిదండ్రులను గౌరవించాలి – ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** ఫాథర్స్ డే సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన తండ్రి సత్యనారాయణ కి శుభాకాంక్షలు తెలియజేసి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాన్న అనేది కేవలం ఒక బంధం మాత్రమే కాదని మార్గదర్శకుడని పేర్కొన్నారు. తన జీవితానికి బలమైన పునాది వేసి తనను ఈ స్థాయికి నడిపించిన నాన్నకృషి మరువలేనిదన్నారు. తాను ప్రజాసేవలో ఉన్నానంటే ఆయన విలువలే తనకు దారి చూపించాయన్నారు. పిల్లలుగా తల్లిదండ్రులకు సేవ చేయడం మన మొదటి బాధ్యత అని వారికోసం ఈ ఒక్కరోజు ప్రత్యేకంగా జరుపుకోవడం కాకుండా ప్రతిరోజూ తల్లిదండ్రులను గౌరవించాలని ఆయన సూచించారు.

## ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





**పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జన హృదయ నేత, బడుగుబలహీనవర్గాల ఆశజ్యోతి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ ప్రభుత్వ హాస్పిటల్ లో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు బ్రేడ్లు పండ్లు పంపిణి చేసి కేక్ కటింగ్ చేసారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ధ్వారా తెలంగాణ రాష్ట్రం మొత్తం తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ధ్వారా ప్రకటించి ప్రజా ప్రభుత్వం ఏర్పరచరన్నారు. కెసిఆర్ కుటుంబం వల్ల ధగా పడ్డ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళుతున్నారని కొనియాడారు. బంగారు తెలంగాణ సాధనలో అడుగులు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టిలకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఆశీర్వాదించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ముల రాజశేఖర్, ఉపేందర్ నాయక్, రాము నాయక్, ఎసి సెల్ అధ్యక్షులు పెంకి శ్రీను, రావుఫ్, ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు మంజూర్, అనిల్, దేవరాజ్, బాలు, అంకయ్య,సుమన్ నాయక్, నందిని, లింగ్యా నాయక్, విజయ్,సాంబయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, షఫీ, జల్లారపు నాగేశ్వరావు, యూత్ నాయకులు కళ్యాణ్, బాషా, కాపర్తి వెంకట చారి,నాగేశ్వరావు , వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు







### వృద్ధాశ్రమంలో అన్నదానం, రక్తదానం శిబిరాల ఏర్పాటు

**కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)–** కొత్తగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా టీపీసీసీ సభ్యులు బాల శౌరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ మోత్కూరి ధర్మారావు ,మాజీ కౌన్సిలర్లు రజాక్, కాసుల వెంకట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉర్దూ ఘర్ వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, పలువురు పార్టీ కార్యకర్తలు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బాల శౌరి మాట్లాడుతూ “ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమాలతో ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలన్నదే తమ లక్ష్యం” అన్నారు.జన్మదిన వేడుకలు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందరిలో ప్రశంసను అందుకుంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, టౌన్ కన్వీనర్ మొహ్మద్ గౌస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్,ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నర్సింహారావు,కొత్తగూడెం టౌన్ యూత్ ఉపాధ్యక్షుడు ఎం.డి. ఉస్మాన్, రంజిత్ నాయుడు, షేక్. నాయిమ్, ఎస్ కె. కరీం, కొమురయ్య,దావూద్, మాజీ కౌన్సిలర్లు తంగేళ్ల లక్ష్మణ్, పల్లపు లక్ష్మణ్, ఎండి రజాక్, కాసుల వెంకట్, నిసర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్,ఆదరి కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి





ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### డిగ్రీ కళాశాల భవనాల మరమ్మతులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్య సంస్థ, వసతి గృహాలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులు, వైద్యసిబ్బంది ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలో శ్రీ రామ చంద్ర డిగ్రీ కళాశాలలో రూ. 35లక్షల పంచాయతి రాజ్ నిధులతో చేపట్టనున్న భవనాల మరమ్మతు పనులకు ఆదివారం కూనంనేని శంకుస్థాపన చేసారు. నంతరం అయన మాట్లాడుతూ గత పాలకులు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేశాయని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ పరిస్థితులను అధిగమించి విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, ప్రభుత్వ విద్యసంస్థల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, విద్యుత్, త్రాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతోందని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరైన నిధులను పెద్దమొత్తంలో విద్యాసంస్థలకు కేటాయిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ సి పద్మ, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, మంద వెంకటేశ్వర్లు, చారి, అఫ్సర్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## నాట్య మయూరి అవార్డు అందుకున్న లౌక్య



**మణుగూరు, సూర్య మేజర్ న్యూస్)** - పట్టణానికి చెందిన చింతలపూడి నాగేంద్రబాబు. సరిత వారి కుమార్తె చింతలపూడి లౌక్య రాధిక స్కూల్ లో 5వ తరగతి చదువుతున్న లౌక్య నాట్యం పై మక్కువతో నాట్యం నేర్చుకొని గతంలో వరంగల్ హనుమకొండ జమ్మికుంట ప్రాంతాలలో ప్రోగ్రామ్స్ చేసి నాట్యం పై ఎన్నో అవార్డు గెలుచుకుంది. హైదరాబాద్‌లో తెలుగు కళా రత్నాల సంస్కృతి సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద కూచిపూడి నృత్య సంబరాల ప్రతిభ అవార్డుల క్రమంలో జాతీయ కవితా సమ్మేళన సినీ గీత విభావరి నిర్వహించారు. ఈ సమ్మేళనంలో చింతలపూడి లౌక్య పాల్గొని తమ ప్రతిభను కనబరిచిన నాట్య మయూరి అవార్డు వరించింది. ఈ అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా అందజేసారు. చిన్నతనంలోనే నాట్యం పై వివిధ విభాగాలలో ప్రతిభ పుష్కరాలు అందుకోవడం చాలా సంతోషదాయకమని పట్టణ ప్రముఖులు, మేధావులు కొనియాడారు. రాబోయే రోజుల్లో చిన్నారి లౌక్య మరెన్నో అవార్డులు గెలుపొందాలని తల్లిదండ్రులు చింతలపూడి నాగేంద్రబాబు. సరిత. లౌక్య చదువుకున్న స్కూలు రాధిక స్కూలు ప్రిన్సిపల్, గురువులు టీచర్స్ సిబ్బంది గ్రామ ప్రజలు. అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్






**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)** - వరంగల్ జిల్లాలోని ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట గ్రామంలో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్స్ సహకారంతో రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు వెంకట రామ నరసయ్య ,కొత్తగూడెం ఏరియా ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ లు ముఖ్య అతిధులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్, యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు 18 మంది వైద్య బృందం సంయుక్తంగా నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షతోపాటు ఈసీజీ బొక్కల అరుగుదల సంబంధించిన టెస్టులు జనరల్ చెకప్ చేసారు. ఈ మెడికల్ క్యాంపులో బుధరావుపేట గ్రామ ప్రజలు చుట్టుపక్కన గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ అధినేత పాషా జునైద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకి ఇలాంటి మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేసే అవకాశం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బ్రిలియంట్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బందికి, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్, యశోద హాస్పిటల్ వారికి,బుధరావుపేట ప్రజలకి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ యూసఫ్ అలీ, ఫాతిమా, చాంద్ పాషా పాఠశాల సిబ్బంది బుధరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### షేక్ యాకుబ్ షావలి రాష్ట్రఅధ్యక్షులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)**- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర మహాసభలు ఈనెల 21, 22 తేదీలలో నిజామాబాద్ లో నిర్వహించనున్నట్లు, ఈ మహాసభలు జయప్రదం చేయాలని పిఎస్సి డబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెం టియుసిఐ ఆఫీసులో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం రీజియన్ కమిటీ సమావేశం, అమర్లపూడి శరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి, టియూసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచకుండా ఇంకా ఎంతకాలం మోసం చేస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికుల ఓట్లు దండుకునేందుకు అనాడు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన, జీతాల పెంపుపై ప్రకటన చేయకపోవడం ఆనాడు కెసిఆర్ మాటలు ఈనాడు రేవంత్ రెడ్డి మాటలు వట్టి జూట మాటలేనని రుజువు చేసుకుంటున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికులకు హక్కులు లేకుండానే చట్టాలు మార్చిందన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో కార్మిక వ్యతిరేక పాలన కొనసాగుతుందని వారు మండిపడ్డారు. జూలై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను అన్ని రకాల కార్మికులు జయప్రదం చేయాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. టియుసిఐ మహాసభలలో కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం అమలు కొరకు చర్చించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై భవిష్యత్తు కార్మిక పోరాటాలను పదును పెట్టేందుకు ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు అమరలపూడి శరత్, పెద్దబోయిన సతీష్, టియుసిఐ జిల్లా నాయకులు చంద్రశేఖర్, జానయ్య, సంజీవరెడ్డి, శంకర్, సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్ పూర్తిచేసిన వంకా సాయినిహారికను అభినందించిన ఎమ్మెల్యే జారే..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** - మండల రెవెన్యూ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మండల పరిధిలోని జగ్గారం గ్రామానికి చెందిన వంకా వీరస్వామి కుమార్తె వంకా సాయి నిహారిక మెడిసిన్ లో ఎంబీబీఎస్ కోర్స్ లో మంచి ఉత్తీర్ణతతో విజయం సాధించింది. ఈ క్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం గండుగులపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా సాయి నిహారిక కు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అనంతరం ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలలో విద్యా కుసుమాలుగా వికసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. చదువులపై దృష్టి సారించి కష్టపడి చదివితే విజయం తమ వశం అవుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఎంబిబిఎస్ స్థాయి వరకు చదివించిన విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్ఐ వంకా వీరాస్వామి నాంచారి దంపతులను ఆయన అభినందించారు. ఈ దిశలోనే చదువులో తనను ప్రోత్సహించి విజయానికి కారకులైన తల్లిదండ్రులు వీరస్వామి నాంచారి లకు కుమార్తె సాయి నిహారిక పాదాభివందనం చేశారు. ఫాదర్స్ డే సందర్భంగా తండ్రి ఆర్ఐ వీరస్వామి కి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశ్రీ అంటే స్ఫూర్తి- ఐ.వి. ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** - ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆదివారం రాజుపేటలో శ్రీశ్రీ 42వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.వి. మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం అనేకమంది అనేక రకాలుగా పోరాటాలు చేశారని, శ్రీ శ్రీ అక్షరాలనే ఆయుధాలుగా మలిచి పేద ప్రజలను చైతన్యం చేశారని కొనియాడారు. సినీ మీడియా ద్వారా కూడా ప్రజలను చైతన్యవంతం చేశారని, శ్రీ శ్రీ ఒక ఉద్యమ కెరటం అని, ఒక ఉద్యమ స్ఫూర్తి అని ఐ.వి. అన్నారు. శ్రీ శ్రీ బాటలో అందరూ ముందుకు సాగాలని ఐ.వి. పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులు, మతోన్మాద శక్తులు ప్రజలను పీడిస్తున్న ఈ కాలంలో శ్రీ శ్రీ రచనల యొక్క ఆవశ్యకత ఎంతో ఉందని ఐ.వి. అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు గడ్డం స్వామి, గడ్డం సుధాకర్, డి.మాధవరావు, ప్రజానాట్యమండలి కళాకారులు నాగలక్ష్మి, చందు, కనకశ్రీ, కోలాటం కళాకారులు, గాయకులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** - తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మండల నాయకులు అభిమానులు కార్యకర్తలతో కలిసి భట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పట్ల ఆయనకు ఉన్న దయ బడుగు బలహీన వర్గాల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపంగా తెలంగాణను సమానత్వంతో అభివృద్ధి దిశగా తీసుకెళ్తు నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే నాయకుడన్నారు. ఈ పుట్టినరోజు ఆయనకు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టే శక్తిని కలిగించాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నానన్నారు.

## ఓణిల అలంకరణ మహొత్సవంలో పాల్గొన్న "కోనేరు"




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**- మండలపరిధిలోని జగన్నాధపురం గ్రామం శ్రీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో కొత్వాల ఉమామహేశ్వరరావు నలిని కుమార్తె సమన్వి ఓణిల అలంకరణ మహొత్సవ వేడుకలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,కొత్వాల శ్రీనివాసరావు,ఆర్ల మురళి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు, కృష్ణ,మహిళ నాయకురాలు కొల్లు పద్మ, చింత నాగరాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం 16 జూన్ 2025

# కాంగ్రెస్ తోనే పేదవాని సొంతఇల్లు సాధ్యం

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని. ఇల్ల%శీ%దు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యఅన్నారు. ముచ్చర్ల లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ గృహనిర్మాణదారులకు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని, గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచా ్చరు......... నిరుపేదల పక్షాన ప్రభుత్వం పని చేస్తుందని... పేదలకు నూతన గృహాలు నిర్మించడమే లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడికి అందుతుందని అన్నారు. పేదోళ్లు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఆనంద పడుతున్నారని అభివృద్ధి ప్రభుత్వానికి అండగా నిలిచి ఆశీర్వదించాలని ఆయన కోరారు. లబ్ధిదారులు పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలలో క్లీన్ సీప్ చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపనిచ్చారు ఈ కార్యక్రమంలో... రాష్ట్ర అగ్రికల్చరల్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. కామేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాప్సింగ్. వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ. మాజీ ఎంపీపీ స రి రామ్ నాయక్. భానుతు నరసింహా నాయక్. గోపిరెడ్డి. ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీనివాసరెడ్డి పర్యటన ను విజయవంతం చేయండి

## –సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలం లో పర్యటించను న్నట్లు మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు తెలిపారు,అదివారం నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉదయం 9 గంటలకు గువ్వలగూడెం లో అంతర్గత రహదారుల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. 9.30 గంటలకు కోరట్లగూడెం లో బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన, మోటాపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కావునా నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మేడిన్ ఇండియా- మేకిన్ ఇండియా తో దేశం ముందడుగు

## –బిజెపి ప్రభుత్వంలో పేద వర్గాలకు సంక్షేమ పథకాలు

## –గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్

కామేపల్లిసూర్య మేజర్ న్యూస్



బిజెపి ప్రభుత్వం మేడిన్ ఇండియా- మేకిన్ ఇండియా నినాదంతో దేశాన్ని ముందుకు తీసుకెళుతుందని దేశంలో పేద వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు రామారావు అధ్యక్షతన జరిగిన మండల జనరల్ బాడీ సమావేశం లో శ్రీను నాయక్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడి 11 సంవత్స రాలు అయిందని దేశ ప్రధాన మంత్రి మోడీ దేశ ప్రజల ఎన్నో పతకాల ను ప్రవేశ పెట్టి పెద ప్రజలకు సహాయ పడ్డారని దేశంలో 18 వేల గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలు కల్పించారని అన్నారు. ఉజ్వల యోజన పథకం కింద 12 కోట్ల కుటుంబాలకు గ్యాస్ కలెక్షన్ ఇచ్చారని రవాణ వ్యవస్థ మెరుగుపరుచుటకు నాలుగు లైన్ల రోడ్లు ఆరు లైన్ల రోడ్లు నిర్మాణం చేపట్టారని వెల్లడించారు.రైల్వే వ్యవస్థను మెరుగు పరచి కొన్ని వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను ఏర్పాటు చేశారని స్వచ్ఛ భారత్ ద్వారా పేదలకు మరుగు దొడ్లు నిర్మించారని కరోనా మహమ్మారి నుండి రక్షించుటకు ఇంజెక్షన్లు తయారు చేసి ప్రజలను కాపాడారని దేశంలో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన కారణంగా అపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్ర స్థావం ాలపై రాఫెల్ యుద్ధ విమానాలను వాడి మహిళా కమండోలతో 25 నిమిషాల్లో పాకిస్తాన్ పై దాడి చేశారని తెలిపారు. అనంతరం బిజెపి మండల యు వమోర్చా అధ్యక్షులుగా కురసం రవీంద్ర, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులుగా మేడిదల సురేష్ యా దవ్, జోగు గూడెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులుగా ధరావత్ బాలకృష్ణ, కెప్టెన్ బంజర పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఈర్ల కోటేశ్వరరావు లను బిజెపి మండల అధ్యక్షుడు రామారావు నియమించారు. వారికి ఆ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు నియామక పత్రాలు అందజేశారు. ఈ జనరల్ బాడీ సమావేశం లో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలూరి రామచంద్రయ్య, బాలాజీ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్, టేకులపల్లి మండల అధ్యక్షుడు శంభు నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, భాస్కర్ నాయక్, గార్ల మండల నాయకులు గణేష్ నాయక్ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపురూప కలయిక

వైరాసూర్యామేజర్ న్యూస్::-



వైరా శ్రీనికేతన్ స్కూల్లో 2004 -2005 టెన్త్ క్లాస్ చదివిన పూర్వ విద్యార్థులందరూ సమ్మేళ నం జరిగింది ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు మరియు టీచర్స్ అందరూ పాల్గొన్నారు. ఇంత హడావిడి జీవితంలో 20 సంవత్సరాల తర్వాత కూడా పూర్వ విద్యార్థులు సమ్మేళనం చేయడం అంటే అది చాలా పెద్ద విషయం అని చెప్పేసి ప్రిన్సిపాల్ ప్రశంసించారు. విద్యార్థులందరూ విద్య గతాన్ని గుర్తు తెచ్చుకొని ఉదయం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆహ్లాదకరంగా ఆనందంగా వాళ్ళ వాళ్ల తీపి గుర్తుల్నీ మేమారు వేసుకొని వారి వారి అనుభవాన్ని వాళ్ళ వాళ్ళ స్నేహితులతో పంచుకొని ఈవినింగ్ వరకు అక్కడ కేటాయించి స్కూలుకి వాళ్ళ తరపున చేద్దామని అందరూ తీర్మానించుకున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ ఎన్నుకొని సంవత్సరం కూడా అందరూ కలుపుకోవాలని మంచి కార్యక్రమం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో. కుదిరిపాక సతీష్. గొల్లమందల బాబు. కళ్యాణ్. ఫణిందర్. ధరావత్ వెంకటేశ్వర్లు. స్వాతి. శైలజ. పుష్ప. సైదులు. సంపసాల రామకృష్ణ. అనంత రాములు. రాంబాబు. స్వప్న. ఉషారాణి. భవాని. సురేషు. పాల్గొన్నారు

# మధిర లో ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

మధిర సూర్య మేజర్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మధిర పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ లు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారందరు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి హోదాలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారనిమల్లు భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్య మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న భట్టి విక్రమార్క, మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతూ, రాష్ట్రంలో మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ జిల్లా బాధ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ, మొండితోక సుధాకర్, నిడమానూరు వంశీ, కరివేని సుధాకర్ అనిల్ కుమార్ నెహ్రూ, 11వ వార్డు బాధ్యులు గద్దల నాని బాణావత్ వెంకటరమణ నాయక్, వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరూరా బట్టి జన్మదిన వేడుకలు..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండలాద్యక్షులు వడ్డే నారాయణ ఆద్వర్యంలో పెద్దగోపతి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బట్టి జన్మదిన వేడుకకు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆపార్టీ గ్రామ శాఖల నాయకులు,కార్యకర్తల మధ్య చిన్నగోపతి గ్రామ సెంటర్ లో ఏర్పాటు చేసిన బట్టి విక్రమార్క జన్మదిన కేక్ ను గ్రామ శాఖ అధ్యక్షులు పొట్లపల్లి శ్రీనివాసరావు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ , మిఠాయిలు పంచి అందరు సంతోషం వ్యక్తం చేశారు.నిండా నూరేళ్ళు చల్లగా జీవించాలని నిత్యం ప్రజా సేవలో ఉంటూ ఈ రాష్ట్రాభివృద్ధికి కోసం కృషి చేసే మీరు ఆయురారోగ్యాలు తో వుండాలని వారు ఆకాంక్షించారు.బట్టి జన్మదిన వేడుకల్లో సొసైటి చైర్మన్ చేరుకుమాళ్ళ రవి,మాజీ సర్పంచులు సవల్ల ముత్తయ్య,జిల్లా మహేష్,కొట్టే రాజశేఖర్,నాగేశ్వరావు,వేలాద్రి,రమేష్,ఎానమయ్య,ఏకే శ్వరావు,వేంకటేశ్వర్లు,అరవింద్ పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్,**



తెలంగాణ ఉప ముఖ్య మంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను. ఆదివారం మండల పరిధిలోని బనిగండ్లపాడు శీలం సిద్ధారెడ్డి చౌరస్తా వద్ద గ్రామ కాంగ్రెస్ కమిటీ, మాజీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం. అక్కిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ యన్నం.సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నీలం రవికుమార్, సొసైటీ డైరెక్టర్లు వేమిరెడ్డి వెంకటరెడ్డి, బాణాల శ్రీనివాసరావు, మండల నాయకులు బొగ్గుల వీరారెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, పురుషోత్తం,పెద్ద మళ్ళ. మోహన్ రావు, మిద్దె. వెంకటేశ్వర్లు, వాటర్ ప్లాంట్ శ్రీనివాస్ రెడ్డి,తాళ్లూరి నాగరాజు, బాణాల. మోహన్ రావు, వీసం.సంతోష్, దాసరి మోక్షం,వేమిరెడ్డి రామిరెడ్డి, శీలం నరేందర్ రెడ్డి,తల్లపురెడ్డి రామిరెడ్డి, పెద్దమల్ల శ్రీనివాస్ రావు, కుడుముల. నారాయణరెడ్డి,వీసం. శ్రీనివాసరావు, తల్లపురెడ్డి సురేందర్ రెడ్డి, భాష, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షేక్. నజిత్ మియాకు నివాళులు అర్పించారు

## -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రురల్ సూర్య మేజర్ న్యూస్:**



ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ, పరిధిలోని జలగం నగర్ కి చెందిన షేక్.నజిత్ మియా (63),ఈ రోజు అనారోగ్య కారణాలతో వారి స్వగృహం నందు మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ నందు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య ,నాగయ్య,సాయి,అబ్దుల్, గోరే, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ పాల్గొన్నారు.

# పాలడుగులో ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**



మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలోఆదివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్ మార్చ్ పేరుతో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజా సమస్యలను నెరవేర్చటమే కాకుండా సంక్షేమ పథకాలు నెరవేర్చుకు తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సుపరిపాలన అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పార్టీ కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారి పుట్టినరోజు సందర్భంగా వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్ మార్చ్ పేరుతో రాష్ట్ర మొత్తం పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజా సమస్యలను నెరవేర్చటమే కాకుండా సంక్షేమ పథకాలు నెరవేర్చుకు తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సుపరిపాలన అందించాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు చేరవేసే విధంగా ఆయన ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగజేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్, పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, గొల్లపూడి కృష్ణారావు, బిడికే రత్నం, ఆది ఆనందరావు, దార్న రాశేఖర్, చప్పిడి వెంకటేశ్వరరావు, వీరంశెట్టి సీతారాములు, నర్వనేని అశోక్, యన్నం వెంకట కోటిరెడ్డి, పణితి సైదులు, షేక్ సైదా, చెరుకూరి కిరణ్, కొల్లి రమేష్, నారపోగు రవి, మెరుగు వెంకటేశ్వర్లు, పువ్వాళ్ళ రాము, తుమ్మల సత్యం, దురిశెట్టి నరసింహారావు, పాసంగులపాటి రవి, తెళ్ళూరి వీరయ్య, చింతనిప్పు ప్రసాద్, ఇమ్మడి రామారావు, యం. వెంకటీ, గోసు రాధాకృష్ణ, గుర్లపూడి చార్లెస్, కారుమంచి జమలయ్య, ఐలూరి కోటిరెడ్డి, కారుమంచి దేవదాసు, వన్నవరపు ఏడుకొండలు, బండి వెంకటేశ్వర్లు, శీలం నాగిరెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, మోరంపూడి మధు, మిట్టపల్లి సతీష్, వేంసాని వెంకటేశ్వరరావు, ఇటుకల మురళి, నాగానబోయిన కృష్ణా, యంగల కృష్ణ, ఆవుల నాగబాబు, నర్వనేని బుజ్జి, కర్నాటి హనుమంతరావు, చింతనిప్పు శ్రీను, చింతనిప్పు కృష్ణారావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, కొరివి కాటమరాజు, తడికమళ్ళ నాగార్జున, షేక్ పీర్ సాహెబ్, షేక్ సైదబాబు, ఎదునూరి శ్రీను (బుజ్జి), గూగుల్ విజయ్, షేక్ రహీం (పండు), వాంకుడోత్ భిక్య, టి నాగబాబు, సలీం, దుగ్గిరాల జాకోబ్, బుడిగి వెంకన్న, ఉపేంద్ర, మోరు శ్రీకాంత్, ముత్యాల కోటి, షేక్ అఫ్జల్, ఏదునూరి కోటయ్య, గాలి రాజీవ్ గాంధీ, గుడిమెట్ల అంజి, చత్తారు వీరభద్రం, వేల్పుల మురళి, మెరుగు రత్నరాజు, వంకాయల వెంకటేశ్వర్లు, ధరావత్ శంకర్ నాయక్, కోసూరి వెంకటరమణ, పెద్దప్రోలు లక్ష్మయ్య, కొమ్మన సత్యం, దొంతుబోయిన రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, తేజావత్ స్వామి, ఇనపనూరు వెంకటేశ్వర్లు, అమర్లపూడి ప్రభాస్, పొట్లపల్లి గోపి, ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు....

# కాడి కట్టి.. మేడి పట్టి... మెరకదున్ని.. చేలో మంత్రి పొంగులేటి

## -మంత్రి శీనన్న ఏరువాక పౌర్ణమి వేడుకల్లో

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండల కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక రైతులతో కలిసి భూమి పూజ చేసి, కాడెడ్లు పట్టుకుని నాగలితో స్వయంగా దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు.పంటలు సమవృద్ధిగా పండాలని అధిక దిగుబడులతో రైతులకు లాభాలు రావాలని గోమాత, భూమాత, ప్రకృతి మాతలకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో ఉత్సాహం నింపింది. మంత్రి పొంగులేటి శ్రీనన్న మాట్లాడుతూ..పంటలు సమృద్ధిగా పండి అన్నదాతలకు మేలు చేకూరాలని మంత్రి ఆకాంక్షించారు. రైతు దేశానికి వెన్నుముక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకునే వారని ప్రస్తుతం అవి కనుమరుగు అవుతున్నాయని బాధ వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ భూమికి రుణపడి ఉన్నవారమేనని తెలిపారు. రైతన్న పొలంలో విత్తనాలు వేసిన తర్వాత పంట చేతికి వస్తేనే సకల జీవకోటి ఆకలి తీరుతుందన్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, ఎన్ని సౌకర్యాలు వచ్చినా వ్యవసాయం విలువ తెలిసినవారు దానిలోనే కొనసాగుతున్నారని తెలిపారు. పుడమి తల్లి పరిరక్షణకు ఉపయోగపడే సేంద్రియ సాగు వైపు అడుగులు వేసి భూమాత ఆశీస్సులు పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, సి డి సి చైర్మన్ యరబ్రోలు సూర్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ రామ సహాయం వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్,మాజీ వైస్ ఎంపీపీ బారి శ్రీనివాస్,మాదాసు ఉపేందర్ రావ్,పెంద్ర అంజయ్య, మహమ్మద్ అహ్మద్ అలీ,చెన్ను వెంకటరమణ,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొండా మహిపాల్, సేట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల ఆధ్వర్యంలో

## -భట్టి జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన, -కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుక కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు, బ్రెడ్డు,పండ్లు,పాలు పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి భట్టికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేవుడు ఆరోగ్యం ఆయుష్షు కనిపిస్తూ చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా బీసీ సెల్ నాయకుడు బోయిన వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నాయకులు దోసపాటి శేఖర్,మాజీ జెడ్పిటిసి మీసా ముత్తయ్య,వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కనుమర్లపూడి రమేష్,కాంగ్రెస్ నాయకులు సూరేపల్లి రామారావు,రాధాకృష్ణ, కొత్తపల్లి సుబ్బయ్య, పెద్దపాక ముత్తయ్య, కడియాల నరేష్,కుక్కల ఆదం,మామిడి కృష్ణ,కొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


# రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలి.....

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ అందరికీ ఒకేలా చట్టం ఉండేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తయారు చేసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడంతో పాటు ప్రజలకు రాజ్యాంగం ఔన్నత్యాన్ని చెప్పేందుకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం కోసం మన పూర్వీకులు చేసిన పోరాటాలు మర్చిపోవద్దని, స్వాతంత్ర్యం కంటే ముందు మన పరిస్థితి, రాజ్యాంగం లేకపోతే మన బ్రతుకు ఎలా ఉండేదో స్వేచ్ఛ ఉంటుందా వంటి పలు అంశాలను గుర్తుంచుకోవాలని, కేంద్రం ప్రస్తుతం రాజ్యాంగ స్ఫూర్తి మర్చిపోయి అధికారం మాత్రమే చేపట్టాలని ప్రాంతాలకు, మతాలకు చిచ్చుపెడుతూ అభివృద్ధిని విస్మరిస్తుందని, సామాన్య ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బారావుకు నివాళి



**సూర్య ప్రతినిధి ఖమ్మం** కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుబ్బారావు భౌతిక కాయాన్ని ఆదివారం సందర్శించి నివాళులు అర్పించిన రాష్ట్ర గెజిటెడ్ అధికారులు సంఘ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా టిఎన్జీఓ అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు,శ్రీ కొణిదెన శ్రీనివాస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్ ఖమ్మం జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి మోదుగ వేలాద్రి, విజయ్ , ఉషశ్రీ తదితరులు.ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రకృతి సిద్ధ యోగ వారి ఆధ్వర్యం లో స్టేడియం లో ఏర్పాటు చేసిన యోగా క్యాంపు లో పాల్గొన్న రాష్ట్ర గెజిటెడ్ అధికారులు సంఘ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా టిఎన్జీఓ అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్ తదితరులు

# భట్టి జన్మదిన సంద్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని ప్రసిద్ధ పురాతన శ్రీ శంభు లింగేశ్వర స్వామి, శ్రీఅభయాంజనేయ ఆలయాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల పేరున అర్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.మల్లు భట్టి విక్రమార్క కు ఆయురారోగ్యాలు, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతి కోసం వారి ఆలోచనలు, ఆశయాలు నెరవేరేలా భగవంతుడు మనోధైర్యం, అధికారం కల్పించాలని మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ర మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ యువ నేత బిపి నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, ఉపాధ్యక్షులు బానోతు జ్వాల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, మరీదు శ్రీనివాసరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, చేబ్రోలు రమ, అంతోటి వెంకటేశ్వర్లు, గుగులోతు రమేష్, శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, యార్లగడ్డ కృష్ణయ్య, ఆళ్ల నాగరాజు, రాయల ప్రభావతి, వేణు గోపాల్, మల్లెల ఉపేందర్, రావట్ల రామాచారి,గాలి రాముడు, గుగులోతు చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆధ్వర్యంలో రచ్చ బండ నిర్మాణం

**-గ్రామస్తుల సమక్షంలో గద్దె ను ప్రారంభం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఉద్యోగుల సమిష్టి కృషి తో గ్రామంలో రచ్చ బండ నిర్మాణం చేపట్టారు. నేలకొండపల్లి మండలం లోని మంగాపురం తండా లో గతంలో ఉన్న రచ్చబండ శిధిలావస్థకు చేరటంతో ఉద్యోగుల సమక్షంలో నూతనంగా రచ్చ బండ నిర్మాణం చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు.గ్రామంలోని ఉద్యోగులు కలిసి మర్రి చెట్టు గద్దె (రచ్చబండ) ను నిర్మించారు.మన ఊరు... మన ఉద్యోగస్తులు.. మన కుటుంబాలు అనే భావంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అందులో భాగంగా రూ. 1.10 లక్షలతో నూతనంగా నిర్మించిన రచ్చబండ ను ఆదివారం టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు తేజావత్ గోవిందరావు ప్రారంభించారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో సమస్యల -పరిష్కారం కొరకు వేదిక ను నిర్మించిన ఉద్యోగులను అభినందించారు.ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ... గ్రామాభివృదిలో కీలక పాత్ర పోషించిన అడిషనల్ డీసీపీ రామదాసు తేజ, ఏడి వెంకటేశ్వర్లు,గాంధీ,రమణ, సక్రియ నాయక్, లక్ష్మా కోటియా తదితరులు సహకరించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, నాగేశ్వరరావు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి జన్మదిన వేడుకలు

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్,**



తెలంగాణ ఉప ముఖ్య మంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు. వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి,జిల్లా నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,అనుమోలు. వెంకట కృష్ణారావు, షేక్ ఇస్మాయిల్, పంబి.శివ, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి, జి.బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కంచర్ల వెంకట నరసయ్య, సొసైటీ చైర్మన్ మూల్పూరి. శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మీడియా ఇంచార్జ మల్లెల. లక్ష్మణరావు మండల కాంగ్రెస్ నాయకులు యన్నం వెంకటేశ్వర రెడ్డి,నన్నపనేని రామారావు, షేక్ జాన్ బాషా, దేవరకొండ రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు, వేజెండ్ల శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటనారాయణ,పెద్దమళ్ళ. మోహన్ రావు, యరమల భాస్కర్ రెడ్డి, నంద్రు. జనార్ధన్, ఆటో శ్రీను, పెద్దమలళ్ళ. రాంబాబు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు, భట్టి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలో మర్లపాడు సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి పుచ్చకాయల సోమిరెడ్డి మహమ్మద్ పైజుద్దీన్ మేడ వెంకటేశ్వరరావు రేగళ్ల శ్రీనివాస్ రెడ్డి గరికపాటి శీను నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

**- వారం రోజుల్లో రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ.,-ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం.**

**- వారం రోజుల్లో రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ.**

**తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి.**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.బచ్చోడు గ్రామంలో బచ్చోడు నుండి ఉర్లగొండ డొంక వరకు రూ. 3 కోట్ల 15 లక్షలతో, రాజారాం గ్రామంలో రాజారాం నుండి జూపెడ వరకు రూ. 2 కోట్ల 42 లక్షలతో నిర్మించనున్న 2.2 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డు పనులకు, సోలిపురం గ్రామంలో సోలిపురం నుండి హలావత్ తండా వయా దర్గా వరకు రూ. కోటి 83 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి సోలిపురం గ్రామంలో ఉన్న హజ్రత్ మన్సూర్ షావలి దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించారు. కాకరవాయి గ్రామంలో పీక్యా తండా నుండి కాకరవాయి వరకు రూ. 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న 3 కిలో మీటర్ల మేర బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.... బచ్చోడు నుంచి ఉర్లగొండ డొంక వరకు 3.2 కిలో మీటర్ల మేర రూ. 3 కోట్ల 15 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 4 రోజులలో పని ప్రారంభించి, ప్రస్తుత సీజన్ ముగిసే లోపు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బచ్చోడు గ్రామంలో ఇప్పటి వరకు రూ. 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల ప్రభుత్వం గత పాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని, రాబోయే వారం రోజుల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు. మన ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి 10 నెలల్లో రూ. 21 వేలకోట్ల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్ఇ శ్రీనివాసా చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం మండల ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

తిరుమలాయపాలెం : ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.బచ్చోడు గ్రామంలో బచ్చోడు నుండి ఉర్లగొండ డొంక వరకు రూ. 3 కోట్ల 15 లక్షలతో, రాజారాం గ్రామంలో రాజారాం నుండి జూపెడ వరకు రూ. 2 కోట్ల 42 లక్షలతో నిర్మించనున్న 2.2 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డు పనులకు, సోలిపురం గ్రామంలో సోలిపురం నుండి హలావత్ తండా వయా దర్గా వరకు రూ. కోటి 83 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి సోలిపురం గ్రామంలో ఉన్న హజ్రత్ మన్సూర్ షావలి దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించారు. కాకరవాయి గ్రామంలో పీక్యా తండా నుండి కాకరవాయి వరకు రూ. 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న 3 కిలో మీటర్ల మేర బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.... బచ్చోడు నుంచి ఉర్లగొండ డొంక వరకు 3.2 కిలో మీటర్ల మేర రూ. 3 కోట్ల 15 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 4 రోజులలో పని ప్రారంభించి, ప్రస్తుత సీజన్ ముగిసే లోపు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బచ్చోడు గ్రామంలో ఇప్పటి వరకు రూ. 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల ప్రభుత్వం గత పాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని, రాబోయే వారం రోజుల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు. మన ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి 10 నెలల్లో రూ. 21 వేలకోట్ల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్ఇ శ్రీనివాసా చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం మండల ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం శాంతి యుత ఐక్య ఉద్యమాలు...

**-మధిర నియోజకవర్గంలో నూతన కమిటీ నియామకం..**

**-ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి..**

**-గల్లి నుంచి డిల్లీ వరకు ముస్లింల హక్కుల సాధనకోసం శాంతియుత ఉద్యమాలు..**

**-ఆర్ పి వి నూతన కార్యవర్గంను అభినందించిన సయ్యద్ సాదిక్ అలి..**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, వక్ఫ్ భూముల రక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల నియామకాలతో జెట్ స్పీడ్ తో దూసుకుపోతుంది. రాజ్యాంగ పరిరక్షణ వేదిక అంతర్భాగమైన ముస్లిం మైనార్టీల ఐక్య వేదిక అనుబంధ సంఘంతో ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పాలేరు నియోజకవర్గం,ఇతర నియోజకవర్గాలతో పాటు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం, మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా, ఇతర జిల్లాలలో ఇప్పటికే నూతన కమిటీల నియామక%శీ% హుషారుగా సాగుతోంది.. ముస్లిం మైనార్టీ యువత తమ ముస్లింల హక్కుల సాధన కోసం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముస్లిం మైనార్టీ ఐక్య వేదికతో కలిసి నడుస్తామని గాంధేయ మార్గంలో కార్యచరణకు పూనుకున్న ఆర్ పి వి సంస్థ కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతామని నూతన కార్యవర్గ%శీ %సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో ప్రతిన బూనారు.. హమ్ సబ్ ఏక్ హై... ముస్లిం మైనార్టీ ఐక్యత వర్ధిల్లాలి, అంటూ నినాదాలతో హోరెత్తించారు..వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం, ముస్లిం మైనార్టీలను చైతన్య వంతులుగా జాగృతం చేసే కార్యచరణను ఆర్ పి వి సంస్థ పయనిస్తుందని జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల నియామకాలతో తమ సంస్థను విస్తరింప చేసి, హక్కుల సాధన కోసం కేంద్ర ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, అందుకు ముస్లిం మైనార్టీ యువత ఆర్ పి వి తెలంగాణ రాష్ట్ర వ్యాప్త కమిటీ నేతల సహకారం ఆవశ్యమన్నారు.ముస్లిం మైనార్టీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించే విధంగా తమ సంస్థ ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన హక్కులను హరిస్తుందని ఆయన ఆరోపించారు. ముస్లిం మైనారిటీల హక్కుల సాధన కోసం ప్రతి ముస్లిం మైనార్టీ యువత నడుంబించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ద్వారా తమ హక్కులను సాధించు కునేందుకు శాంతియుత, గాంధేయ మార్గంలో తమ సంస్థ ఉద్యమిస్తూ... పయనిస్తుందని పేర్కొన్నారు.. 33 జిల్లాలలో పూర్తిస్థాయిలో కమిటీలు వేసి ముస్లిం మైనార్టీల హక్కులను సాధించుకునేందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో శాంతియుతంగా జరిగే కార్యక్రమాల కార్యచరణకు



త్వరలో శ్రీకారం చుట్టబోతున్నామని ఆయన అన్నారు.. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ నూతన కమిటీలు అన్ని నియోజకవర్గాలకు ఆదర్శప్రాయమని ఆయన అన్నారు.. అర్పివి సంస్థ మదిర నియోజక వర్గం ముదిగొండ మండలం వన%శీ%వారి కృష్ణాపురం గ్రామ అధ్యక్షులుగా షేక్ నాగుల్, ఉపాధ్యక్షులుగా షేక్ యూసుఫ్ మియా, కార్యదర్శిగా జలీల్ పాషా, సహాయ కార్యదర్శిగా షేక్ జమాల్, కోశాధికారిగా సమీనా బేగం, గౌరవ సలహాదారులుగా షేక్ జానిమియా, ఖాసీం సాహెబ్, అమీర్ సాహెబ్, మున్నా, కార్యవర్గ సభ్యులుగా రాజబ్ అలీ, శంషుద్దిన్, జానీ, మదార్, మౌలాలి, మహమ్మద్ జాన్, అక్బర్, నాగుల్ మీరా, సోషల్ మీడియా ఇంచార్జీ గా షేక్ మజీద్ నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ మజీరుద్దీన్ తదితలున్నారు..